ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం





బ్రహ్మసముద్రం: ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, ఉరవకొండ: ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, ఎమ్మెల్సీ మంగమ్మ, వజ్రకరూరు: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా, మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి
- ముమ్మరంగా ప్రచారం

కుందుర్పి/బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ బలపరచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవీ రామచంద్రారెడ్డిని గెలిపించాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ కోరారు. మంత్రి మంగళవారం ఉదయం కుందుర్పి మండలం బెస్తరపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులను కలసి వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వాల్మీకి డైరెక్టర్ పాలాక్షి, వైస్ఎంపీపీ బీజప్ప, సచివాలయ మండల కన్వీనర్ ఈ.రాము, సర్పంచులు మమత, అతావుల్లా, జగన్, మారుతేశ్వరి, ఎంపీటీసీలు ఓనాథ్, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, నాయకులు రామూర్తి, బీటీ రాము, బొమ్మలింగ తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి గ్రామాల్లో మంత్రి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి, వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, సర్పంచ్‌లు ఆదినారాయణ రెడ్డి, గోవిందప్ప, రామ్మోహన్, వైస్ ఎంపీపీ వెంకటేష్ నాయక్, ఎంపీటీసీ బూనప్ప, నాయకులు పాలబండ్ల చంద్రశేకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ బలపరిచిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రరెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, ఏడీసీసీ బ్యాంకు జిల్లా చైర్‌పర్సన్ నిఖిత, హస్తకళల కార్పొరేషన్ చైర్‌పర్సన్ హరిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, బెస్త, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు రమణ, వెంకటేష్, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, జిల్లా పంచాయతీరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు బసవరాజు, వీరన్న, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

వజ్రకరూరు: అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొనకొండ్ల గ్రామంలోని గ్రామ సచివాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పూలే గురుకుల పాఠశాలల్లో ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సు గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు ఆరు లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు వచ్చేలా సీఎం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ భవిష్యత్ మారేలా పెట్టుబడుల సేకరణ



రాయదుర్గం: ఉపేంద్రరెడ్డికి కేక్ తినిపిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా

రాయదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి, పట్టుదలతోనే ఏపీకి పెట్టుబడులు వరదలా పారయని, ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే దేశ, అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజాలు రాష్ట్రంలో భారీ పరిశ్రమల ఏర్పాటు కోసం కదిలివచ్చారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడంపై పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద మంగళవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. బాణసంచా పేల్చి జై జగన్ అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు శ్రీనివాస్ యాదవ్, వలీబాషా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చుంచుల నాగప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తాక్‌తో కలసి విప్ విలేకరుల సమావేశం నిర్వహించారు.. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సీఎం జగన్‌పై ఉన్న నమ్మకంతో రూ.13.41 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకోవడం గర్వకారణమన్నారు. దీంతో 6.09 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. చంద్రబాబు హయాంలో స్పెట్లర్లు విక్రయించేవారికి, వాహన డ్రైవర్లకు సూటు, బూట్లు తొడిగి ఉత్తుత్తి హంగామా చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

పారిశ్రామిక హబ్‌గా ఏపీ

ఉరవకొండ: విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సక్సెస్ కావడంతో మంగళవారం పట్టణంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, హెచ్‌డీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ నిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్ తదితరులు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విశాఖలో రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో రూ.13.41 లక్షల కోట్లు పెట్టుబడులు, 378 ఒప్పందాలు జరిగాయని తద్వారా 6.09 లక్షలమందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మార్గం ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా దిగ్గజ పారిశ్రామికవేత్తలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేలా చేసి ఏపీని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, పంచాయతీరాజ్, బీసీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, వీరన్న, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఓబుళేసు, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు ఏసీఎర్రిస్వామి, తిప్పయ్య, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు కుళ్లాయిస్వామి, చెంగల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జోరు.. వైఎస్సార్‌సీపీ నేతల హుషారు



వజ్రకరూరు: ప్రచారం నిర్వహిస్తున్న యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్



బెళుగుప్ప: రామసాగరంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రకరూరు/రాయదుర్గం రూరల్/గుమ్మఘట్ట/ఉరవకొండ రూరల్/కంబదూరు/బెళుగుప్ప/కణేకల్లు: వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించి ప్రభుత్వానికి అండగా నిలవాలని యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్ కోరారు. మంగళవారం వజ్రకరూరు మండలంలోని జరుట్లరాంపురం, వెంకటాంపల్లి, వెంకటాంపల్లిపెద్దతాండా, రాగులపాడు, వందికుంట, చిన్నహోతూరు, పొట్టిపాడు, చాబాల, ధర్మపురి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, సర్పంచులు మోనాలిసా, భూమా కమలమ్మ, కొర్రా శివాజీనాయక్, మల్లెల జగదీష్, సురేంద్ర, బాల్యం సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

✦ రాయదుర్గం మండలంలోని వేపరాల, నాగిరెడ్డిపల్లి, కదరంపల్లి, కాశీపురం తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో జెడ్పీటీసీ, మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున, మండల కోఆప్షన్ సభ్యులు దిలావరుల్లా సాబ్, కొండాపురం సొసైటీ అధ్యక్షుడు గౌని లక్ష్మిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ధనుంజయ, వీరాపురం ప్రకాష్, కుర్మారెడ్డి, నాగిరెడ్డిపల్లి ముక్కణ్ణ, వేపరాల నాగేంద్ర, కదరంపల్లి బొజ్జప్ప, బాబులు, మస్తాన్, నగేష్, గొల్లపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

✦ గుమ్మఘట్ట మండలంలోని నేత్రపల్లిలో సర్పంచ్ వినూత, ఎంపీటీసీ సభ్యురాలు శ్యామలమ్మ, రంగచేడు గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు మారెక్క, వైఎస్సార్‌సీపీ నాయకులు హేమారెడ్డి, స్వామి, వెంకటేశులు, మంజు తదితరులు ప్రచారం చేశారు.

ఉరవకొండ మండలంలో నిర్వహించిన ప్రచారంలో సచివాలయ గృహసారథుల కన్వీనర్ తేజోనాథ్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సుంకన్న, సర్పంచ్‌లు శ్రీరాములు, లక్ష్మీదేవి, వంశీ, పల్లిలింగన్న, అన్నపూర్ణ, సిద్ధార్థ, ఎర్రిస్వామిరెడ్డి, ప్రసాద్‌నాయక్, నాగరాజునాయక్, రామకృష్ణ, ఎంపీటీసీలు వెంకటేశ్, సుధప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

✦ కంబదూరు మండలంలో నిర్వహించిన ప్రచారంలో సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, నాయకులు మీసేవ కుమార్, రిజ్వాన్, బాగేపల్లి చంద్ర, చెన్నకేశవులు, వడ్డే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

✦ బెళుగుప్ప మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్‌లు రమేష్, ఎండీ పెద్దన్న, మండల నాయకులు త్రిలోక్‌రెడ్డి, గోవిందరెడ్డి, కేశవరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కరుణాకర్, హనుమంతురెడ్డి, తిమ్మన్న, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

✦ కణేకల్లు మండలంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, కార్యదర్శి ఆదినప్పగురు చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మండల అగ్రిబోర్డు చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, ఎంపీటీసీ వన్నూరుషా, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు రామక్రిష్ణారెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్‌రెడ్డి నియామకంపై సంబరాలు




కూడేరు, బెళుగుప్పలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ/బెళుగుప్ప/వజ్రకరూరు/ఉరవకొండ రూరల్: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు యువనేత ప్రణయ్‌రెడ్డిని నియమించినందుకు కూడేరు, బెళుగుప్ప, వజ్రకరూరులో మంగళవారం ఆపార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. కూడేరు ఎంపీపీ చాంబర్‌లో భారీ కేక్‌ను పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిష్టప్ప, రామాంజినేయులు, రాజశేఖర్, శివ, సంగప్ప, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే బెళుగుప్పలో నిర్వహించిన సంబరాల్లో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, అవులెన్న సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, సర్పంచ్‌లు రమేష్, పురుషోత్తం, సచివాలయ కన్వీనర్‌ల కరుణాకర్, పూల ప్రసాద్, నాయకులు మచ్చన్న, గోవిందరెడ్డి, తిప్పేస్వామి నాయక్, రాధాకృష్ణారెడ్డి, మహేష్, నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి, గాలి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఆదేవిధంగా వజ్రకరూరు మండలంలో నిర్వహించిన సంబరాల్లో జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, సర్పంచు మోనాలిసా, మండల కార్యదర్శి నల్ల బోతులరాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ కిరణ్‌కుమార్, నాయకులు ప్యాపిలి కిష్ట, అర్జున్, ప్యాపిలి వీరా, భీమా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. జరుట్లరాంపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీపీ రమావత్‌దేవి, ఆలయ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, సర్పంచులు శివాజీనాయక్, భూమా కమలమ్మ, నాయకులు హబీబ్, సామానాయక్, మంజు, రాజు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఉరవకొండ మండలంలో నిర్వహించిన సంబరాల్లో గృహసారథుల కన్వీనర్ తేజోనాథ్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సుంకన్న, సర్పంచ్‌లు శ్రీరాములు, లక్ష్మీదేవి, వంశీ, పల్లి లింగన్న, అన్నపూర్ణ, సిద్ధార్థ, ఎర్రిస్వామిరెడ్డి, ప్రసాద్‌నాయక్, నాగరాజునాయక్, రామకృష్ణ, ఎంపీటీసీలు వెంకటేశ్, సుధప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దేశప్రగతిలో మహిళలది కీలకపాత్ర

రాయదుర్గం రూరల్: కుటుంబం, దేశం ప్రగతిపథంలో పురోగమించడంలో మహిళలే కీలకమన్న విషయాన్ని గ్రహించిన ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి, సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయని మహిళాసాధికార విభాగం సమన్వయకర్త ఫరీసా అన్నారు. మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగమణి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి నారాయణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

తండాల్లో హోలీ సంబరాలు

బెళుగుప్ప: మండలంలోని గిరిజన తండాల్లో మంగళవారం హోలీ పండుగ సంబరాలను ఉత్సాహంగా చేసుకున్నారు. మండలంలోని బెళుగుప్ప తండా, బ్రాహ్మణపల్లి తండా, యలగలవంక తండా, కాలువపల్లి తండా గ్రామాల్లో గిరిజనులు నృత్యాలు చేస్తూ రంగులను జల్లుకున్నారు.

వాహనాల వేలం

శెట్టూరు: మద్యం కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎక్సైజ్ సీఐ బాషా, ఎస్ఐ యువరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం వేలం నిర్వహించారు. 28 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోకు వేలం పాట నిర్వహించగా రెండు వాహనాలు మిగిలాయి. వేలం ద్వారా ప్రభుత్వానికి జీఎస్టీతో కలిపి మొత్తం రూ. 6,05,812 ఆదాయం వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

వరిగడ్డి దగ్ధం

కణేకల్లు: పట్టణంలోని దిగువవీధిశ్లే రోడ్డులో మంగళవారం వరిగడ్డి ట్రాక్టర్‌కు నిప్పంటుకుని గ్రాసం దగ్ధమైంది. వివరాలు.. రైతు కె.ఎర్రిస్వామి వరిగడ్డిని బంధువుల కోసం ట్రాక్టర్‌లో తీసుకెళుతుండగా వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. దీంతో వరిగడ్డి మొత్తం కాలిపోయింది. డ్రైవర్ వెంటనే ట్రాలీ ఎత్తి అగ్నికి ఆహుతవుతున్న వరిగడ్డిని అన్‌లోడ్ చేశాడు. స్థానికులు నీళ్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. రూ.20 వేల వరకూ నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.

చౌక బియ్యం పట్టివేత

డి హిరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ మండలం జాజరకల్లు టోల్‌ప్లాజా వద్ద మంగళవారం రాత్రి విజిలెన్స్, రెవెన్యూ అధికారులు చేసిన దాడుల్లో 32 క్వింటాళ్ల చౌక బియ్యం పట్టుబడ్డాయని డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్ తెలిపారు. బియ్యాన్ని రాయదుర్గం ఎంఎల్ఎస్ పాయింట్‌లో అన్‌లోడ్ చేయించి వాహనంతో పాటు నిందితుడిని పోలీస్‌స్టేషన్ లో అప్పగించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

క్లుప్తంగా

హోలీ శుభాకాంక్షలు



పూజలు చేస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: హోలీ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మంత్రి స్వగృహంలో మంగళవారం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. హోలీ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఉత్సాహం నింపాలని మంత్రి ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా మంచి జరగాలి: విప్



రాయదుర్గం: ప్రజలందరికీ ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మంగళవారం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రధనస్సులోని రంగులు వసంతంగా కురిసే ఆనందాల పండుగ సందర్భంగా ప్రతి ఇంటా మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

అడవులను పరిరక్షించుకుందాం

కుందుర్పి: అడవులను పరిరక్షించుకుందామని అటవీశాఖ అధికారి పరమేశ్వరప్ప సూచించారు. రెండు రోజులుగా జంబుగుంపల, కొలిమిపాళ్యం, బెస్తరపల్లి తదితర గ్రామాల్లో అడవుల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, నిప్పు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వేసవిలో అడవులకు నిప్పు పెట్టకుండా కాపర్లు, ఆయా గ్రామాల ప్రజలు తోడ్పాటునందించాలన్నారు. అడవుల్లో విలువైన కలపను తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్‌లెట్ అందజేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ, సబ్జెక్టు నిపుణులు

ఉరవకొండ: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూఓ రామ్మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహం, సాంఘిక సంక్షేమ వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు సబ్జెక్టు నిపుణుల చేత ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులకు మంచి మెటీరియల్ అందిస్తున్నామని, ప్రతి విద్యార్థీ అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ప్రత్యేక ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను అందించారు. సబ్జెక్టు నిపుణులు ప్రభాకర్, శ్రీనివాసులు, వీరన్న, వార్డెన్లు జగన్నాథ్, ఓబుళయ్య, సుగుణ, రామలక్ష్మి, లక్ష్మీనారాయణ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పశువులకు టీకా తప్పనిసరి

కుందుర్పి: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని స్థానిక పశు వైద్యాధికారి ప్రసాద్ సూచించారు. మంగళవారం కుందుర్పి, మలయనూరు, అప్పిలేపల్లి తదితర పంచాయతీల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకూ 6,500 పశువులకు గాలికుంటు టీకాలు వేశామన్నారు. తమ సిబ్బంది మూడు గ్రూపులుగా విడిపోయి పశువులకు టీకాలు వేస్తున్నారని.. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

వైభవంగా భంభంబాబా షంషీర్ ఉత్సవం



షంషీర్‌ను ఊరేగిస్తున్న స్వామి శిష్యబృందం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మహాయోగి భంషేక్ అబ్దుల్‌వహాబ్ స్వాములు(భంభంబాబా) ఉరుసులో భాగంగా మంగళవారం స్వామి షంషీర్(బ్రహ్మోత్సవం) ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున గుర్రంపై స్వామి షంషీర్ ఉత్సవాన్ని పట్టణంలో ఊరేగించారు. ఉదయం 10 గంటలకు దర్గాకు చేరుకుంది. డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో షంషీర్ ఉత్సవాన్ని ఊరేగించారు. ఉత్సవాలకు కులమతాలకతీతంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. భంభంస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామి జియారత్ కార్యక్రమం జరిగింది. రాత్రి ఆశ్రమ పీఠాధిపతులచే ఆధ్యాత్మిక ప్రసంగం అనంతరం గురుపూజ, జియారత్ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిశాయి. నిర్వాహకులు బషీర్ అహ్మద్, అబ్దుల్ వాహబ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

టీడీపీవి మోసపూరిత వాగ్దానాలు



మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబువి మోసపూరిత వాగ్దానాలని, అతడి మాయమాటలకు ఏమాత్రం ఆకర్షితులైనా తినేకూటిలో మట్టివేసుకున్న వాళ్లవుతామనే విషయం ప్రతి ఓటరుకూ తెలియజెప్పాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం విప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించే కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ తరఫున పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా విజ్ఞప్తి చేయాలన్నారు.

ఎస్‌బీఐ పథకాలను సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గంటౌన్: ఎస్‌బీఐ ప్రవేశపెట్టిన అత్యధిక వడ్డీ అందించే అమృత్ కలశ్, అమృత్ కలశ్ సర్వోత్తం పేరిట నూతన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాయదుర్గం ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ పీఎస్ఎల్ఎస్ ఫణికుమార్ సూచించారు. డిపాజిట్ స్కీమ్‌లపై ఖాతాదారులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం పట్టణంలోని బ్యాంక్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బజారు రోడ్డు ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దేవర ఉత్సవాలు

గుమ్మఘట్ట: మండలంలోని రంగచేడు గ్రామంలో రాజుల దేవర, బంగారు దేవర, కలుగోడు గ్రామంలో గాదిర పాలనాయక దేవర ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి సమీపంలో ఉన్న వేదావతి హగరిలో జలధికి తీసుకెళ్లి, మంగళవారం గ్రామంలో ఊరేగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

బొమ్మనహాళ్: అక్రమంగా కర్ణాటక నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన పింజారి హుసేన్, బోయ కాంతయ్య కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా గోవిందవాడ క్రాస్ వద్ద అరెస్టు చేశామన్నారు. 65 (90 ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించామన్నారు.

జూదరుల అరెస్టు

బొమ్మనహాళ్: మండలంలోని కురువల్లి గ్రామానికి చెందిన తొమ్మిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. సోమవారం రాత్రి మండలంలోని కురువల్లి శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన తొమ్మిది మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ. 63,500 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంపీటీసీపై కేసు నమోదు

రాయదుర్గం రూరల్: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసిన డి.హీరేహాళ్ మండలం సోమలాపురం టీడీపీ ఎంపీటీసీ మొండి మల్లికార్జునపై కేసు నమోదు చేసినట్లు రాయదుర్గం అర్బన్ ఎస్ఐ సుమన్ తెలిపారు. విప్ పై గ్రూపుల్లో పోస్టు చేసిన అనుచిత వ్యాఖ్యలను సాక్ష్యంగా చూపుతూ 74 ఉడేగోళం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సోషియల్ మీడియా కో కన్వీనర్ అమరేష్ మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శరవేగంగా రైల్వే ఆధునికీకరణ పనులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. తాజాగా 1వ ప్లాట్‌ఫాం నుంచి 2వ ప్లాట్‌ఫాం వెళ్లేందుకు ఫుట్‌పాత్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. అంతేకాక భవన నిర్మాణ పనులు, నూతన ప్లాట్‌ఫారం పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఫుట్‌పాత్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రయాణికులు ప్లాట్‌ఫాం దాటేందేందుకు ఇబ్బందులు పడేవారు. త్వరలో నూతన రైల్వే స్టేషన్ భవనాలతోపాటు ప్లాట్ ఫాం అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. భారీ క్రేన్‌ల సాయంతో ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్ బ్రిడ్జిని చూసేందుకు స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మరోవైపు నూతన ప్లాట్ ఫాం అందుబాటులోకి వస్తే రాయదుర్గం రైల్వేస్టేషన్‌లో దూర ప్రాంతాలకు వెళుతున్న అనేక రైళ్లను నిలిపేందుకు అవకాశం ఉంటుందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.